తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



# స్టేట్ రౌండప్
STATE ROUNDUP



## ఆయుధాలను అప్పగించండి: సిపి

ఎన్నికల నేపథ్యంలో నగరంలో 144 సెక్షన్



హైదరాబాద్,మార్చి22:
రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో లైసెన్స్‌డ్ ఆయుధాలను కలిగి ఉన్న వారు సంబంధిత పోలీస్టేషన్‌లలో వాటిని స్వాధీనం చేయాలని హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాసరెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికలు ముగిసే వరకు కొత్త ఆయుధ లైసెన్స్‌ల జారీని నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఆయుధాలను స్వాధీనం చేసుకుంటారు.

మిగతా 2లో..

## మేయర్ విజయలక్ష్మితో కాంగ్రెస్ నేతల భేటీ

పార్టీకి రావాలని ఆహ్వానించిన దీపాదాస్, వేం నరేందర్

హైదరాబాద్,మార్చి22:
లోక్‌సభ ఎన్నికల వేళ తెలంగాణలో రాజకీయం రసవత్తరంగా మారింది. జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడం హాట్ టాపిక్‌గా

మిగతా 2లో..



# కాంగ్రెస్, బిజెపిలకు దిక్కులేదు

### మా అభ్యర్థులకు వలవేసి టిక్కెట్లు

### రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ విఫలం

### జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

హైదరాబాద్,మార్చి22:
కాంగ్రెస్, బిజెపిలకు దిక్కులేక బిఆర్ఎస్ నేతలను రప్పించి టిక్కెట్లు ఇస్తున్నారని, బీఆర్ఎస్ నుంచి వేరే పార్టీలోకి వెళ్లేవారిని వదిలిపెట్టేది లేదని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హెచ్చరించారు. పార్టీ మారే నేతలు పదవులకు రాజీనామా చేసి వెళ్లాలని చెప్పారు. పార్టీ మారిన నేతలని ప్రజలు చెప్పులతో కొడతారని వార్నింగ్ ఇచ్చారు. శుక్రవారం నాడు తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీకి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఎంపీ అభ్యర్థులు లేక తమ పార్టీ నేతల వెంట పడుతున్నారని మండిపడ్డారు. కొందరు పిరికి పందలు పార్టీ మారుతున్నారని ధ్వజమెత్తారు. స్వలాభం కోసం రాజకీయాలను భ్రష్టు పట్టించిన నేతలు ఒక పార్టీలో గెలిచి మరో పార్టీలోకి వెళ్లడం శోచనీయమని అన్నారు. అక్రమాలు చేసిన వారు పార్టీ మారితే వారి అక్రమాలను బీఆర్ఎస్సే బయట పెడుతుందని హెచ్చరించారు. అకాల వర్షాల వల్ల రాష్ట్రంలో రెండు లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని చెప్పారు. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు భరోసా కల్పించకుండా గత కేసీఆర్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం తగదని అన్నారు.

మిగతా 2లో..




## పార్లమెంటులో ప్రజల గొంతుక అవుతా

ఎంపిగా గెలిపిస్తే సమస్యలపై పోరాడుతా

మార్నింగ్ వాకర్స్‌తో వినోద్ కుమార్



కరీంనగర్,మార్చి22:
ప్రజలకు ఏ కష్టమొచ్చినా ఆపదలో అండగా ఉంటా. ప్రజా సమస్యలపై పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతునవుతా.. ప్రజలు ఒక్క సారి ఆలోచన చేసి తనను గెలిపించి పార్లమెంట్‌కు పంపాలని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్ అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో నగర మేయర్ సునీల్ రావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, స్థానిక కార్పొరేటర్ సతీష్, నగర కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి మార్నింగ్ వాక్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

మిగతా 2లో..

## కమిషన్లకోసం పవర్‌పర్చేజ్ అగ్రిమెంట్లు

రేవంత్ రెడ్డిపై లక్ష్మణ్ ఆరోపణలు

హైదరాబాద్,మార్చి22:
కమిషన్ల కోసం ప్రైవేట్ సంస్థల నుంచి విద్యుత్ కొనటానికి సీఎం రేవంత్‌రెడ్డిప్లాన్ చేస్తున్నారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం నాడు బీజేపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... విద్యుత్ కొనుగోళ్లపై ఎన్టీపీసీ

మిగతా 2లో..





## జగిత్యాలలో డ్రగ్స్‌రాకెట్ ముఠా

అమ్మాయిలకు గంజాయి అలవాటు

వ్యభిచార ఉచ్చులోకి లాగే యత్నాలు

జగిత్యాల,మార్చి22:
యువత జీవితాలను నాశనం చేస్తున్న డ్రగ్స్ వినియోగం అంతకంతకూ వ్యాపిస్తూనే ఉంది. కొన్ని ముఠాలు రహస్యంగా ఈ చీకటి దందాని నడిపిస్తూనే ఉన్నాయి. తమ జేబులు నింపుకోవడం కోసం విద్యార్థుల జీవితాలతో డ్రగ్స్ ముఠాలు చెలగాటమాడుతున్నాయి. వారిని మత్తుకి బానిసలు చేసి జీవితాలను నాశనం చేస్తున్నాయి. చివరికి మైనర్లను సైతం మత్తుకు

మిగతా 2లో..



## ఆయుధాలను అప్పగించండి: సిపి

మొదటిపేజీ తరువాయి..

తిరిగి వాటిని ఎన్నికలు ముగిసాక అప్పగిగస్తారు. ఈ సమయంలో కొత్త లైసెన్సులు జారీ చేయరు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో హైదరాబాద్ లో 144 సెక్షన్ విధించారు. ఈ మేరకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. సిటీలో తక్షణమే 144 సెక్షన్ అమల్లోకి వస్తుందని.. జూన్ 6 వరకు అమల్లో ఉంటుందన్నారు. గ్రేటర్ పరిధిలో పబ్లిక్ కు అంతరాయం కల్గకుండా శాంతి భద్రతలను కాపాడడమే తమ లక్ష్యమన్నారు. 144 సెక్షన్ ప్రకారం ఎన్నికల సమయంలో లైసెన్స్‌డ్ ఆయుధాలను కలిగి ఉ ండకూడదు. అలాగే ఎన్నికల పక్రియ ముగిసే వరకు కొత్త గన్ లైసెన్సుల జారీ నిలిపివేయబడుతుంది. అభ్యర్థులకు మద్దతుగా రాజకీయ ర్యాలీలు లేదా సమావేశాల సమయంలో గన్ లను ఉపయోగించకూడదు. మే 13న హైదరాబాద్‌లో తెలంగాణ లోక్ సభ ఎన్నికలకు పోలింగ్ జరగనుంది.జూన్ 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

## కమిషన్లకోసం పవర్‌పర్చేజ్ అగ్రిమెంట్లు

మొదటిపేజీ తరువాయి..

లేఖలు రాస్తుంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం మౌనంగా ఎందుకు ఉందని ప్రశ్నించారు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన తప్పులనే సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నారని మండిపడ్డారు. కమిషన్లు రావన్న ఉద్దేశంతోనే ఎన్టీపీసీ దగ్గర ప్రభుత్వం విద్యుత్ కొనుగోలు చేయటం లేదన్నారు. ఎన్టీపీసీతో పవర్ పర్చేజ్ అగ్రిమెంట్(పీపీఏ) ఎందుకు చేసుకోవటం లేదు? అని నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్టీపీసీ మూడు లేఖలు రాసిన ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే.. ఇతర రాష్ట్రాలతో ఒప్పందం చేసుకుంటామని ఎన్టీపీసీ లేఖల్లో తెలిపిందని అన్నారు. విద్యుత్ కొనుగోళ్లపై గతంలో విమర్శలు చేసిన కాంగ్రెస్.. ఇప్పుడు ఏమి సమాధానం చెబుతోందని ఎంపీ లక్ష్మణ్ ప్రశ్నించారు.



# కాంగ్రెస్, బిజెపిలకు దిక్కులేదు

మొదటిపేజీ తరువాయి..

గత ప్రభుత్వంలో అంచనాలు వేసి వెంటనే నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వంలో రైతు బంధు నిధులను త్వరగా రైతుల ఖాతాల్లో వేశామని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు రైతులకు డబ్బులు ఇవ్వలేదని అన్నారు. తాము రైతు బంధు కోసం సిద్ధంగా ఉంచిన నిధులు ఏ కాంట్రాక్టర్‌కు ఇచ్చారో తెలుసునని చెప్పారు. 9 నెలల్లో తాము భక్త రామదాసు ప్రాజెక్ట్ కట్టింది వాస్తవమా కాదా? అని ప్రశ్నించారు. ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. వెంటనే రెండు లక్షల రైతు రుణమాఫీ, వరికి రూ. 500 బోనస్ ఇవ్వాలని పల్లా రాజేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.





## పార్లమెంటులో ప్రజల గొంతుక అవుతా

మొదటిపేజీ తరువాయి..

తాను 2019లో ఎంపీగా ఓటమి చెందిన కూడా కరీంనగర్ లోనే నివాసం ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉన్నానని గుర్తు చేశారు. కానీ, బండి సంజయ్ ఎంపీ అయ్యాక ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో లేడని పేర్కొన్నారు. కేంద్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా కూడా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసే దమ్ము తనకు ఉందని చెప్పారు. కానీ బండి సంజయ్ ఎంపీ అయ్యాక అభివృద్ధి కోసం నయాపైసా నిధులు తేలేదని విమర్శించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తనను ఎంపీగా గెలిపిస్తే ట్రిబుల్ ఐటీతో పాటు పరిశ్రమలను తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్, జక్కుల నాగరాజు యాదవ్, సాయి, వెంకట్, శేఖర్ రావు, ఏనుగు తిరుపతి రెడ్డి, ఆనంద్, దూలం సంపత్, సూరి, అనిల్, సాయికృష్ణ తదితరులు.

## మేయర్ విజయలక్ష్మితో కాంగ్రెస్ నేతల భేటీ

మొదటిపేజీ తరువాయి..

మారింది. ఈ నేపథ్యంలో ఆమె హస్తం గూటికి వెళ్తారా? అనే సస్పెన్స్ నెలకొంది. ఈ క్రమంలో కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్తోంది. అలాగే హైదరాబాద్ సిటీ నాయకులపై దృష్టి సారించింది. దీంతో, తాజాగా జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మితో తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మేయర్‌ను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. దీంతో, ఆమె నిర్ణయంపై ఉ త్కంఠ నెలకొంది. అనంతరం విజయలక్ష్మి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో చేరాలని దీపాదాస్ మున్షీ ఆహ్వానించారు. కార్యకర్తలతో చర్చించిన తర్వాత నిర్ణయం చెబుతాను. వారి అభిప్రాయం మేరకు నిర్ణయం తీసుకుంటాను. రెండుసార్లు నన్ను గెలిపించిన కార్యకర్తలకు చెప్పకుండా ఎలాంటి నిర్ణయం తీసుకోను అని కామెంట్స్ చేశారు. ఇదిలా ఉండగా.. తెలంగాణలో ఆపరేషన్ ఆకర్ష్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నేతలు వేగవంతం చేశారు. బీఆర్ఎస్, బీజేపీ, అసంతృప్త నేతలను టా÷-గ్గ÷ట్ చేసి హస్తం గూటికి తెచ్చుకుంటున్నారు. ఈ క్రమంలో ఇటీవల కాంగ్రెస్ గూటికి ప్రతిపక్ష పార్టీలోని సీనియర్ నేతలు, అంతకుముందు కాంగ్రెస్‌ను వీడిన నేతలు హస్తం గూటికి చేరుతున్నారు.



## జగిత్యాలలో డ్రగ్స్‌రాకెట్ ముఠా

మొదటిపేజీ తరువాయి..

బానిసలుగా మార్చుతున్నాయి. మాయమాటలతో పిల్లలను డ్రగ్ రాకెట్‌లోకి లాగి, వారి చేత అసభ్యకరమైన పనులకు పాల్పడేలా పురిగొల్పుతున్నాయి. ఇలాంటి షాకింగ్ ఘటన తాజాగా జగిత్యాలలో వెలుగు చూసింది. ఓ తండ్రి చేసిన ఫిర్యాదుతో ఒళ్లు గగుర్పొడిచే ఈ డ్రగ్స్ బాగోతం బయటపడింది. జగిత్యాలలో పదో తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని కొన్ని రోజుల నుంచి వింతవింతగా ప్రవర్తించడం మొదలుపెట్టింది. మొదట్లో ఈ విషయాన్ని కుటుంబ సభ్యులు అంతగా ఖాతరు చేయలేదు. అయితే.. ఈమధ్య అమ్మాయి మరింత విచిత్రంగా వ్యవహరిస్తుండటంతో తండ్రికి అనుమానం వచ్చింది. ఎందుకిలా ప్రవర్తిస్తోందని ఆరాతీయగా.. ఆమె గంజాయికి అలవాటు పడిందని తండ్రికి తెలిసింది. దీంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదుతో రంగంలోకి దిగిన శిశు సంరక్షణ కమిటీ.. వెంటనే దర్యాప్తు చేపట్టింది. ఈ విచారణలో భాగంగానే మరిన్ని విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. ఆ అమ్మాయితో పాటు పదో తరగతి చదువుతున్న ఇతర విద్యార్థినులు సైతం మత్తుకు బానిసైనట్లు తేలింది. మొత్తం 10 మంది బాలికలు గంజాయికి బానిసైనట్లు తెలిసింది. అసలు ఈ అమ్మాయిలకు ఎక్కడి నుంచి గంజాయి అందిందని మరింత లోతుగా విచారించగా.. దీని వెనుక ఓ సెక్స్ రాకెట్ ముఠా ఉన్నట్టు వెలుగులోకొచ్చింది. ఆ బాలికలను గంజాయికి బానిసలను చేయడమే కాదు.. వారిని హైదరాబాద్‌లోని రేవ్ పార్టీలకు కూడా తరలిస్తున్నట్టు వెల్లడైంది. అలా తరలించినందుకు గాను.. ప్రతి పార్టీకి రూ.30 వేలు ఆ ముఠాకు అందుతున్నట్టు తెలిసింది. ఈ తరుణంలోనే నార్కొటిక్ బ్యూరో అధికారులు రంగంలోకి దిగారు. సెక్స్ రాకెట్ ముఠాపై లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. సూత్రధారులు ఎవరనే విషయంపై ఆరా తీస్తున్నారు. మరోవైపు.. మత్తుకు బానిసైన విద్యార్థినులను స్వధార్ హోంకు తరలించారు. ఈ ఘటనతో విద్యార్థినుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. తమ పిల్లల ఈ పరిస్థితికి కారణమైన వారిని శిక్షించాలని కోరుతున్నారు.

## పోలీస్ అధికారిపై ఫోక్సో కేసు

రమస్యంగా విచారిస్తున్న పోలీసులు

వరంగల్,మార్చి22: కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌లో గతంలో ఎస్ఐగా పని చేసి ప్రస్తుతం సీఐగా పొరుగు జిల్లాలో పనిచేస్తున్న పోలీస్ అధికారిపై ఫోక్స్ చట్టం కింద కేసు నమోదైనట్లు సమాచారం. 2022లో కేయూలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న సమయంలో ఆ అధికారి స్టేషన్ పరిధిలో ఒక మహిళతో సన్నిహిత సంబంధాలు నెరిపినట్లు తెలిసింది. ఈ విషయంలో సదరు మహిళ భర్త పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేయగా ఏఆర్‌కు అటాచ్ చేశారు. అనం తరం సీఐగా పదోన్నతి పొంది ఖమ్మం జిల్లాకు, అటునుంచి భూపాలపల్లి జిల్లాకు బదిలీపై వెళ్లిన అధికారి ఇంకా మహిళతోనే సన్నిహిత సంబంధం కొనసాగిస్తున్నట్టు తెలిసింది. ఈ క్రమంలో సదరు మహిళ కూతురిపై కన్నేసిన పోలీస్ అధికారి లైంగిక దాడికి యత్నించినట్లు ఇటీవల కేయూ పీఎస్‌లో బాలిక తల్లి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. గురువారం సదరు అధికారిపై లైంగికదాడికి యత్నం, ఫోక్స్ కేసు నమోదు చేసినట్లు తెలిసింది. ఈ విషయమై కేయూ సీఐని వివరణ కోరగా నిజమే అని చెప్పారు. కేయూ పీఎస్‌లో కేసు నమోదు అయిందని, కస్టడీలో ఉన్నాడని చెప్పారు. రహస్యంగా విచారణ చేస్తున్నట్లు తెలిసింది.



# మెపా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా దాసరి శాంత కుమారి ముదిరాజ్ నియామకం

**సిద్దిపేట టౌన్ (ప్రజాజ్యోతి :** ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్రం ( ఎంఈపిఏ) మెపా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ప్రభుత్వ ఉపాధ్యాయురాలు గా పని చేస్తున్న సిద్దిపేట జిల్లా, పట్టణానికి చెందిన దాసరి శాంత కుమారి ముదిరాజ్ ను మెపా యూనియన్ కి రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు నియామక పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బోట్ల పల్లి సంజీవన్ కుమార్,గౌరవ అధ్యక్షులు డాక్టర్ జగన్ మోహన్ ముదిరాజ్ ముదిరాజ్ లు ఈ శాంత కుమారి ముదిరాజ్ కు అందజేశారు. ముదిరాజ్ పెద్దలు, ఆమె అభిమానులు అందరూ కులాలకు, సంఘాలకు అతీతంగా శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా శాంతకుమారి ముదిరాజ్ మాట్లాడుతూ నాకు రాష్ట్ర కమిటీ లో స్థానం రావడానికి కృషి చేసిన సిద్దిపేట జిల్లా మెపా అధ్యక్షులు పిట్ల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి నాయిని కృష్ణ ముదిరాజ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. శాంత కుమారి మాట్లాడుతూ..జాతి అభివృద్ధి ఐక్యత కోసం అందరినీ కలుపుకుని ముఖ్యంగా మహిళ సాధికారత కోసం ముందుకు వెళతానని అన్నారు. అలాగే ముదిరాజ్ ల రిజర్వేషన్ సాధన కోసం కలిసి కట్టుగా ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు కృషి చేస్తానని, అందుకోసం ఐక్య ఉద్యమాలు చేస్తాను అని అన్నారు. నాకు ఈ పదవి అప్పగించిన రాష్ట్ర కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# వైభవంగా గంగాభవాని 23వ వార్షికోత్సవం



**చిన్న కోడూర్,మార్చి 22 ( ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో శ్రీ గంగాభవాని 23వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించిన.గంగాభవాని ఆలయ కమిటీసభ్యులు..అధ్యక్షులు మల్యాలఉప్పలయ్య ,ఉపాధ్యక్షులు మల్యాల రాకేష్ ,ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింలు, కోశాధికారి మల్యాల శ్రీనివాస్,డైరెక్టర్లు అంగరంగ వైభవంగా 23 వార్షికోత్సవం నిర్వహించారు. గంగపుత్ర సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని గంగ భవానికి మాణిక్యాలు సమర్పించారు. మహిళలు గంగాభవాని ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులు.ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు గుడిసె లక్ష్మయ్య, ఉపాధ్యక్షులు కనుగుల రమేష్ ,ప్రధాన కార్యదర్శి గుడిసె భిక్షపతి ,కోశాధికారి గుండు భాస్కర్, మాజీ అధ్యక్షుడు పంపరి కనకయ్య, డైరెక్టర్లు గొటె లక్ష్మణ్ ,పంపరి నరేష్, గుండు వెంకటేష్, నాగరాజు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# యాదవ సంఘం అధ్యక్షుడిగా సంతోష్ యాదవ్ ఎన్నిక





**కోహెడ, మార్చి 22 (ప్రజా జ్యోతి)** కోహెడ మండల యాదవ సంఘం అధ్యక్షుడుగా పలుమార్ సంతోష్ యాదవ్ ఎన్నికయ్యారు. శుక్రవారం రోజున మండల కేంద్రంలో యాదవ సంఘం సభ్యుల సమావేశం నిర్వహించగా,వివిధ గ్రామాలకు చెందిన యాదవ సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు. మండల అధ్యక్ష పదవి కోసం ఎన్నికల పోటీని నిర్వహించారు. ఈ పోటీలో బండ సుమన్ యాదవ్ పై పలుమార్ సంతోష్ యాదవ్ గెలుపొందారు. ఉపాధ్యక్షుడిగా అమ్ముల ఉపేందర్,ప్రధాన కార్యదర్శిగా ఇట్టబోయిన రమేష్ యాదవ్, సహాయ కార్యదర్శిగా తాడిచెట్టు దయానందులు ఎన్నికైనారు. సందర్భంగా పలుమార్లు సంతోష్ యాదవ్ మాట్లాడుతూ... నాపై నమ్మకం ఉంచి నన్ను ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ తమకు అప్పగించిన ఇంత పెద్ద బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని నాపై నమ్మకం ఉంచిన కుల పెద్దలకు కృతజ్ఞతలు తెలుపుతూ అలాగే యాదవ సంఘం అభివృద్ధికై నా వంతు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కుల సంఘం పెద్దలు, సభ్యులు పాల్గొన్నారు.ఖ

# శ్రీసాయి విద్యాలయంలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**దౌల్తాబాద్ /రాయపోల్ మార్చి 22 (ప్రజా జ్యోతి)** దౌల్తాబాద్ మండల పరిధిలోని దొమ్మాట శ్రీ సాయి విద్యాలయంలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రజిత విద్యార్థులకు వారి జీవిత లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష్యాన్ని సాధించే వరకు నిరంతరం కృషి చేయాలన్నారు మైముద్దీన్ ప్రిన్సిపల్ గా నితిజ డిఇఓ. ప్రణయ్ ఎంఈఓ సమీక్ష అవంతిక అన్విత సమన్విత, శ్రావ్య,ప్రత్యూష ,సాత్విక రేవతి, అక్షిత, రెహానా. ఆయేషా,లాస్య, బాను, ఆదినాథ్, వివేక్, ప్రణీత్, కార్తీక్ సుశాంత్, కుషాల్ . వంశీ, తేజస్విని

# తండ్రి తల్లి నానమ్మ మృతి చెందడంతో అనాధలుగా మారిన ముగ్గురు పిల్లలు



**రాయపోల్ మార్చి 22. (ప్రజా జ్యోతి)** అనారోగ్యంతో మృతి చెందిన సంఘటన రాయపోల్ మండల పరిధిలోని లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మచ్చ దుర్గవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన దుర్గవ్వ చిన్నతనంలోనే కొడుకు స్వామి, కోడలు సుజాత మృతి చెందారు. కొడుకు, కోడలు మృతి చెందిన అప్పటినుండి దుర్గవ్వ ముగ్గురు పిల్లల్ని చిన్నతనం నుండే పెంచి పెద్ద చేసింది. దుర్గవ్వ మృతి చెందడంతో ముగ్గురు పిల్లలకు అమ్మా, నాన్న, నానమ్మ ముగ్గురు చనిపోవడంతో ముగ్గురు పిల్లలు అనాధలుగా మారారు. విషయం తెలుసుకున్న రాయపోల్ కాంగ్రెస్ మండల నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి, 5,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పట్ల సుధాకర్, దుర్గాప్రసాద్, దయాకర్, కొనింటి రాజు, నాగరాజు, కరుణాకర్, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అభీష్టం మేరకే హుస్నాబాద్ అసెంబ్లీకి పొన్నం పోటీ

- ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలుపు
- అధిష్టానం ఆదేశంతో మంత్రిగా బాధ్యతలు
- మంత్రి పొన్నం ప్రభాకర్ పై బొమ్మ మాటలు సరైనవి కావు
- బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి తన మాటలను బేషరతుగా వెనక్కి తీసుకోవాలి
- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బంక చందు



**హుస్నాబాద్, మార్చి 22 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై హుస్నాబాద్ బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి వ్యాఖ్యలు సరైనవి కావని తక్షణమే వెనక్కి తీసుకోవాలని హుస్నాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బంక చందు అన్నారు. శుక్రవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల అభిప్రాయ సేకరణ మేరకే పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నుండి అసెంబ్లీ స్థానానికి పోటీ చేశారని తద్వారా ప్రజలు ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించారని అనంతరం కాంగ్రెస్ అధిష్టానం మంత్రి పదవి కేటాయించడం జరిగిందని తెలిపారు. గతంలో కాంగ్రెస్ పార్టీ బొమ్మ శ్రీరామ చక్రవర్తి తండ్రి బొమ్మ వెంకన్న కు వేములవాడలో అవకాశం ఇస్తే ఓడిపోయింది వాస్తవం కాదా అన్నారు. బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి మాట్లాడే ముందు ఆలోచన చేసుకోవాలని హుస్నాబాద్ ప్రాంతంలో మీకున్న గౌరవాన్ని కోల్పోవద్దని పార్టీ కోసం అలా మాట్లాడడం సరైన పద్ధతి కాదని అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా బండి సంజయ్ నియోజకవర్గాన్ని ఏం అభివృద్ధి చేశారో తెలిపి ఓట్లు అడగాలని అన్నారు. రాష్ట్ర బిజెపి అధ్యక్ష పదవి నుండి తొలగించడం బండి సంజయ్ చేసిన అవినీతికి నిదర్శనం కాదా అన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో బండి సంజయ్ కి కరీంనగర్ ప్రజలు తగిన గుణపాఠం నేర్పారని అయినప్పటికీ పార్లమెంట్ ఎన్నికలలో హుస్నాబాద్ ప్రజలను ఓట్లు అడగడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ 6 గ్యారంటీలు, ఇచ్చిన హామీల అమలుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గం, కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎవరికీ టికెట్ ఇచ్చినా కాంగ్రెస్ గెలుపుకు తమ వంతు బాధ్యతగా నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఇప్పటికైనా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి తన పేరు ముందు పెట్టుకునే మాజీ హౌసింగ్ సొసైటీ చైర్మన్ కూడా కాంగ్రెస్ ప్రభుత్వ చలవే అని గుర్తించాలని తక్షణమే మంత్రి పొన్నం ప్రభాకర్ పై తన మాటలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్ వల్లపు రాజు, నాయకులు యాదవ రెడ్డి, పెరుమాండ్ల సర్వాగౌడ్, బొమ్మగాని హరిబాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ స్టేషన్ పరిశీలన



**కొడంగల్ మార్చి 22 ప్రజా జ్యోతి న్యూస్ ::** ఈనెల 28న జరగబోవు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా కొడంగల్ మండల ఎంపీడీవో కార్యాలయాన్ని పోలింగ్ స్టేషన్ గా ఏర్పాటు ఏర్పాటు చేయడంతో అధికారులు ఎంపీడీవో కార్యాలయాన్నిపరిశీలించారు. ఈ పోలింగ్ స్టేషన్లో మూడు మండలలు కొడంగల్, బొమ్రాస్పేట్ , దౌల్తాబాద్ మండలాలకు చెందిన ప్రజలచే ఎన్నుకోబడిన 56 మంది తమ ఓటు హక్కును వినియోగించడం జరుగుతుందని 56 మందిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ్యుడని తన ఓటు హక్కును ఇక్కడే వినియోగించవచ్చునని తెలియ వచ్చిందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో కాడ అధికారి వెంకట్ రెడ్డి , ఎంపీడీవో ఉషశ్రీ , తాసిల్దార్ విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, ఎంపీడీవో సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణారెడ్డి , తదితర అధికారులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం మళ్ళీ 'కాంగ్రెస్' దే

– కాంగ్రెస్ అభ్యర్థి సునీత

మహేందర్ రెడ్డి విజయం ఖాయం: పోతుల వినోద్ యాదవ్





**మౌలాలి, మార్చి 22, (ప్రజాజ్యోతి) :** మల్కాజిగిరిమల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గంలో మళ్ళీ 'కాంగ్రెస్' జెండా ఎగుర వేస్తామని ఆ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ అన్నారు. కాంగ్రెస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థిని సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి మరో మారు కాంగ్రెస్ సత్తా చాటుతామని ఆయన తెలిపారు. శుక్రవారం నిర్వ హించిన మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గం సన్నాహ సమావేశా నికి ఆయన మౌలాలి డివి జన్ నుంచి పార్టీ శ్రేణుల తో కలిసి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిని పట్నం సునీతా మహేందర్ రెడ్డిని ఆయన మర్యాద పూర్వ కంగా కలిసి, శుభాభినంద నలు తెలిపారు. ఈ సంద ర్భంగా వినోద్ యాదవ్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో కాంగ్రెస్ ప్రభుత్వం దశల వారీగా ఆరు గ్యారెంటీ పథకాలను విజయవంతంగా అమలు చేస్తుండటం పట్ల ప్రజలు ఎనలేని సంతోషం వ్యక్తం చేస్తున్నా రని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయంలోనే అన్ని వర్గాల ప్రజలకు మంచి చేకూరు తుందన్నారు. వరుసగా అమలు చేస్తున్న సంక్షేమ పథకా లు, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి అన్ని వర్గాల ప్రజల మద్దతు ఉందని, లోక్ సభ ఎన్నికల్లో తెలం గాణ రాష్ట్రంలో కాంగ్రెస్ మెజారిటీ స్థానాలను కైవ సం చేసుకుంటుందని ఆయన చెప్పారు. మల్కాజిగిరి లోక్ సభ అభ్యర్థి సునీత మహేం దర్ రెడ్డిని భారీ మెజారి టీతో గెలిపించుకుని సీఎం రేవంత్ రెడ్డికి కానుక ఇస్తా మన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి ఫరూ క్, మహిళ నాయకురా లు మొహముదా బేగం, షేక్ జాన్ బీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు.. స్టేషనరీ సామాగ్రి, తినుబండారాల పంపిణీ





**మల్కాజిగిరి, మార్చి 22,(ప్రజాజ్యోతి):** మల్కాజిగిరి కి చెందిన సురభీ వారధి ఫౌండేషన్ సేవా సంస్థ ఛైర్మన్ డాక్టర్ ఎం బీ ఆర్ కామేశ్వర్ రావు ఆధ్వ ర్యంలో శుక్రవారం విద్యా ర్థులకు అవసరమైన స్టేషనరీ సామాగ్రితో పాటు తినుబండారాలను పంపి ణీ చేశారు. దాత జె.అన్న పూర్ణ ఆర్థిక సహాకారంతో ఆమె మనవడు లక్ష్మి రణవీర్ పుట్టినరోజు సందర్భంగా నిరాశ్రయు లైన పిల్లలకు రూ 5,000 ఖరీదైన పెన్సిల్స్, పెన్స్, క్రేయాన్స్, కలర్స్ తో పాటుగా, పల్లీలు, నువ్వు లతో చేసిన 'చిక్కీ'లు పేద స్కూల్ పిల్లలకు అంద చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ డాక్టర్ ఎం బీ ఆర్ కామేశ్వర్ రావు మాట్లా డుతూ.. ప్రతి ఇంట్లో జరిగే చిన్న చిన్న కార్యక్రమాలకు గుర్తుగా అనాధ పిల్లలకి, వృద్ధా శ్రమాలకి ఏదో ఒక ప్రాంతంలో వారికి సహా య సహాకారాలు అందిం చడం వల్ల బలమైన, సంతోషకరమైన, ఆరోగ్య ప్రదమైన సమాజం ఏర్ప డుతుందన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణ లో ఇన్ ఛార్జ్ భిక్షపతి, సురభి వారధి ఫౌండేషన్ సభ్యులు సునీత, జి. వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అగ్ని ప్రమాదాల నివారణ పై అవగాహన సదస్సు

**కొడంగల్ మార్చి 22 ప్రజా జ్యోతి న్యూస్::** కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో శుక్రవారం అగ్ని ప్రమాదాల నివారణ పై అవగాహన సదస్సును కొడంగల్ అగ్నిమాపక కేంద్రం అధికారి టి ప్రభాకర్ విద్యార్థిని విద్యార్థులకు అగ్ని ప్రమాదాల పైన అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు వేసవికాలంలోనే ఎక్కువగా జరుగుతాయని షార్ట్ సర్క్యూట్ తో మంటలు ఆస్తి ప్రాణ నష్టం జరుగుతుందని , పంటలు పండించిన తర్వాత పొలంలో అవసరం లేని వ్యర్థాలకు నిప్పు పెడితే పక్క పొలంలో వేసిన పంటకు మంటలు అంటుకొని నష్టం జరుగుతుందనని ఎల్పిజి లీకేజ్ తో మంటలు చెలరేగి ఆస్తి ప్రాణ నష్టం వాటిల్లుతుందని వీటన్నింటిపై అవగాహన పెంచుకొని సకాలంలో నివారణ చర్యలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సును నిర్వహించారు . కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్రం సిబ్బంది డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సర్ ప్రొఫెసర్ డాక్టర్ %ు%. రాజారాం మరియు ఎన్ఎస్ఎస్ 1 అండ్ 2 అధికారులు మరియు అధ్యాపకులు , అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# మనం చేసే రక్తదానం ఒక కుటుంబంలో సంతోషాన్నిస్తుంది

– యువత రక్తదానం చేసి సమాజ సేవలో ముందుండాలి

– జిల్లా అదనపు ఎస్పీ యు రవీందర్ రెడ్డి



**వికారాబాద్ ప్రతినిధి,మార్చి 22(ప్రజా జ్యోతి):** మనం చేసే రక్తదానం ఒక కుటుంబంలో సంతోషాన్ని నింపుతుందని వికారాబాద్ జిల్లా అదనపు ఎస్పి యు. రవీందర్ రెడ్డి అన్నారు. జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి ఆదేశాల మేరకు వికారాబాద్ డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం వికారాబాద్ పట్టణం లోని అంబేద్కర్ భవన్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని జిల్లా అదనపు ఎస్పీ పర్యవేక్షించారు. వికారాబాద్ సబ్ డివిజన్ పరిధిల నుండి విద్యార్థుల తో పాటు యువకులు రక్త దాన శిబిరంలో ఉత్సాహంగా పాల్గొనగా పోలీస్ అధికారులు, పోలీస్ సిబ్బంది రక్తదానం చేసి తమ వంతు సమాజసేవలో లో పాల్గొన్నారు. మెడికల్ అధికారులు 158 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదని మనం చేసే రక్తదానం ఒక కుటుంబం లో సంతోషాన్ని ఇస్తుందన్నారు. యువకులు ఎవరికైనా రక్తం అవసరం అయినా లేదా ఎక్కడైనా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తే రక్తదానం చేసి తమ వంతు సమాజ సేవ చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో వికారాబాద్ సబ్ డివిజన్ లోని ధారూర్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, మోమిన్ పేట్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు, వికారాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజు, వికారాబాద్ సబ్ డివిజన్ లోని నవాబుపేట, మోమిన్ పేట్, మర్పల్లి, బంటారం, ధారూర్, వికారాబాద్ పోలీస్ స్టేషన్ ల ఎస్సైలు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండానే అక్రమ తవ్వకాలు!

– ప్రభుత్వ, పట్టా భూముల్లో నాపరాతి నిక్షేపాలు

– నిద్ర మత్తులో గనుల శాఖ



**తాండూర్ మార్చి 22 ప్రజా జ్యోతి :–** గనుల శాఖ నుండి ఏమాత్రం అనుమతులు లేకుండానే నాపరాతి నిక్షేపాలు వెలికి తీసేందుకు తవ్వకాలు చేపట్టిన కూడ ఆ శాఖ అధికారులు మాత్రం పట్టించు కోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాండూర్ మండలం మల్కాపూర్,కోటబాస్పల్లి, సంగెం కలాన్ గ్రామ శివారులలో ప్రభుత్వ, పట్టా భూముల్లో నాప రాతి నిక్షేపాలు ఉన్నాయి. దీంతో కొందరు డబ్బు సంపాదించడం కోసం పంటలు పండే పట్టా భూములను సైతం ఏమాత్రం నాన్ అగ్రికల్చర్ భూమిగా మార్చుకోకుండానే నా పర్తి నిక్షేపాలను తొలగించేందుకు అక్రమ తవ్వకాలు చేపడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చుకోవడంతో పాటు గనుల శాఖ ద్వారా అనుమతులు ఉండాలి. కానీ కొందరు వ్యాపారాస్తులు మాత్రం అక్రమంగా తవ్వకాలు జరుపుతున్నారు. ఇదంతా తెలిసినా కూడ సంబంధిత రెవెన్యూ, మైన్స్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. డబ్బు సంపాదించడమే ధ్యేయంగా పని కట్టుకున్న కొందరు అక్రమార్కులు ఆడిందే ఆట, పాడిందే పాట అన్న చందంగా మారింది. వికారాబాద్ జిల్లా తాండూరు మండలం మల్కాపూర్, గ్రామం శివారులలోనీ సర్వేనెంబర్ 70లో పట్టా భూమిని ముసుగులో గనుల శాఖ ద్వారా అనుమతులు పొంది నాపరాతి నిక్షేపాలను గెలికి తీయాల్సి ఉండగా అవేవీ పట్టినట్లుగా తవ్వేస్తున్నారని అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మూడు రోజుల క్రితం తాండూరు మైనింగ్ శాఖ కార్యాలయంలో మైనింగ్ శాఖ అధికారి ఏడి సత్యనారాయణకు ఫిర్యాదు సైతం చేసినట్లు తెలిసింది. ఇదంతా జరిగినా కూడా గనులు, భూగర్భవనరుల శాఖ స్పందించకపోవడంతో ఎతెచ్చగా తవ్వకాలు జరుపుతున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ మైన్స్ శాఖ అధికారులు స్పందిస్తారని ప్రజలు కోరుతున్నారు.

# చెరువులో పడి మహిళ మృతి



**కొడంగల్ మార్చి 22 ప్రజా జ్యోతి న్యూస్** ఓ మహిళ చెరువులో పడి మృతి చెందిన సంఘటన కొడంగల్ నియోజకవర్గ దౌల్తాబాద్ మండల కేంద్రంలోని పెద్ద చెరువులో చోటు చేసుకుంది. దౌల్తాబాద్ మండలము తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన ఆశమ్మ దాదాపు 46 సంవత్సరాలు గల ఆశమ్మ పెద్ద చెరువులో పడి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు స్థానికుల సహాయంతో బయటికి తీశారు దీంతో పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు ఎస్సై శ్రీశైలం యాదవ్ తెలిపారు. కాగా మృతికి గల కారణాలు తెలియాల్సి ఉందన్నారు.

## భూదాను భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకుని కబ్జా చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

### – సిపిఐ నందిగామ మండల కార్యదర్శి గడ్డం జంగయ్య



**నందిగామ, మార్చి 22 (ప్రజాజ్యోతి):** నందిగామ రెవిన్యూ శివారులోని భూదాన భూమిని నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్ చేసుకుని కబ్జా చేసిన వ్యక్తిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ నందిగామ మండల కార్యదర్శి గడ్డం జంగయ్య ప్రకటనలో డిమాండ్ చేశారు. నందిగామ రెవెన్యూ శివారులోని 545 సర్వే నెంబర్ 11 ఎకరాల 21 గుట్టల భూమిని రికార్డులను తారుమారు చేసి అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకుని అబ్జర్వ్ చేసి చేసిన వ్యక్తిని తక్షణమే అరెస్టు చేసి చట్ట పరంగా శిక్షించి అట్టి భూమిని పేదల కోసం ప్రభుత్వం పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం చట్టపరంగా చర్యలు తీసుకొని స్వాధీనం చేసుకోకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ఎర్రజెండాలు చేతబట్టి అట్టి భూదాన భూమి పేదలకు పంచుతామని తెలిపార. ఎంతటి వారైనా ప్రభుత్వ భూములను అక్రమిస్తే చర్యలు తీసుకుంటామని భరోసా ప్రభుత్వం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

## విజయ డయాగ్నస్టిక్స్‌లో అత్యాధునిక ఓపెన్ ఎంఆర్ఐ




**హైదరాబాద్, మార్చి 22 (ప్రజా జ్యోతి) :** అధునాతన డయాగ్నస్టిక్ ఇమేజింగ్ అందుబాటును విస్తృతం చేస్తూ ఫ్యూజిఫిల్మ్ ఇండియా భారత దేశపు అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ బి2 సి డయాగ్నస్టిక్ చైన్ అయిన విజయ డయాగ్నస్టిక్ సెంటర్లో అద్భుతమైన ఓపెన్ ఎంఆర్ఐ యంత్రం 'ఎపెర్టో లూసెంట్' ను ఏర్పాటు చేస్తున్నట్లు ఫ్యూజిఫిల్మ్ ఇండియా ఎండీ కోజీ వాడా శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఫ్యూజిఫిల్మ్ ఇండియా, విజయా డయాగ్నస్టిక్ సెంటర్ మధ్య ఈ సహకారం డయాగ్నస్టిక్ టెక్నాలజీలో గణనీయమైన పురోగతిని సూచిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ కేర్ బిజినెస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, హెచ్ఓడీ చందర్ శేఖర్ సిబల్, విజయ డయాగ్నస్టిక్ సెంటర్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శేషాద్రి వాసన్ పాల్గొన్నారు.

## మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని ఖరారు చేయడం హర్షనీయం

### – పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని లక్ష ఓట్ల భారీ మెజారిటీతో గెలిపిస్తాం

### – ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి



**కూకట్‌పల్లి, మార్చి 22 (ప్రజా జ్యోతి) :** మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థిగా పట్నం సునీత మహేందర్ రెడ్డిని ఖరారు చేయడం హర్షనీయమని ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం బంజర హిల్స్ లోని ఆయన కార్యాలయంలో మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పార్లమెంటు నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో ఏవిధంగా కష్టపడ్డారో,ఇప్పుడు కూడా అదేవిధంగా కష్టపడి పని చెయ్యాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ అని, తిరిగి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపాలంటే అది ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి మల్కాజిగిరి పార్లమెంటు అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని లక్ష ఓట్లతో గెల్పించుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ డివిజన్ అధ్యక్షుడు కుక్కల రమేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏనాడో నిర్మించుకున్న ఇండ్ల ఆక్రమణకు యత్నం

### – యెన్కెపల్లి గ్రామంలో బిసిలపైన రెడ్డిల దౌర్జన్యం

**మొయినాబాద్, మార్చి 22 (ప్రజా జ్యోతి):** మొయినాబాద్ మండల పరిధిలోని యెన్కెపల్లి గ్రామంలో 40 సంవత్సరాల కిందట ఇండ్లను నిర్మించుకుని జీవిస్తున్న వారిని ఖాళీ చేయించే ప్రయత్నం జరుగుతోందని గ్రామ-స్థులు ఆందోళన చెందుతున్నారు. సాదా బైనామా పత్రాల ద్వారా ఆనాడు ఇంటి స్థలాలు కొనుగోలు చేశామని, ఇప్పుడు ఒక వ్యక్తి కొనుగోలు ప్రక్రియ సరిగా లేదని చెప్పి కోర్టు ద్వారా నోటీసులు ఇచ్చి ఖాళీ చేయించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. యెన్కెపల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 196 %ూాా.ూా.ూా%గల భూమి పుల్లారెడ్డి గత కొన్ని సంవత్సరాల క్రితం 1985 లో అనగా 35 సంవత్సరాల క్రితం తమకు అమ్మారని బాధిత కుటుంబాలు తెలిపాయి. చీపిరి శ్రీరాములు, కావలి మల్లేష్, కావలి యాదమ్మ. కటికి బంతిలాల్. కావలి జంగయ్య, కావలి శ్రీనివాస్. కావలి సత్యనారాయణ. కావలి అమృత. కావలి యాదమ్మ. మంగలి లక్ష్మిలు ఇండ్లు నిర్మించుకుని జీవిస్తున్నారు. వీరికి గ్రామ పంచాయతీలో ఇంటి నెంబరులు కూడా జారీ చేశారు. 2012 నుండి ఇంటి పన్ను కూడా గ్రామపంచాయతీలో చెల్లిస్తున్నామని చెబుతున్నారు. ఇలా బీసీలమైనా తమపైన రెడ్డి వర్గీయులు దౌర్జన్యం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఈ భూమిలో కొందరికి ఆ ప్లాట్ల రిజిస్ట్రేషన్ చేయగా మరికొందరికి చేయలేదు. ఇప్పుడు ఆ భూమి మాదంటూ కోర్టు ద్వారా నోటీసులు పంపుతున్నారని తెలిపారు. ఇండ్లు నిర్మించుకున్న వారు కరెంట్ కనెక్షన్స్ కూడా తీసుకున్నారని అన్ని పన్నులు చెల్లించామని చెబుతున్నారు. ఈ అన్యాయాన్ని అరికట్టాలని కోరుతూ మండల డిప్యూటీ తహసిల్దారుకు వినతి పత్రం అందించినట్లు చెప్పారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ప్రతీ ఒక్కరూ సైనికుల్లా పని చేయాలి

### – టీపీసీసీ అధికార ప్రతినిధి డా సత్యం శ్రీరంగం



**కూకట్‌పల్లి, మార్చి 22 (ప్రజా జ్యోతి) :** మల్కాజ్ గిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. పార్లమెంటు నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం శుక్రవారం కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని గన్ పార్క్ జయలక్ష్మి గార్డెన్స్ లో శనివారం మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి అధ్యక్షతన, మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గ ఇంఛార్జ్, రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో పార్లమెంటు పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల ఇంఛార్జ్ లు మైనంపల్లి హన్మంత రావు, బండి రమేష్, తోటకూర వజ్రేష్ యాదవ్, కొలన్ హన్మంత రెడ్డి, పరమేశ్వర రెడ్డి, వెన్నెల, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, సీనియర్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, నక్క ప్రభాకర్ గౌడ్, జక్కిడి ప్రభాకర్ రెడ్డి నాయకులతో పాటు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం ప్రజా ప్రభుత్వ కార్యక్రమాలను ఇంటింటికి తీసుకెళ్లి గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, సోదరులు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పార్టీగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చేయాల్సిన భాద్యత కాంగ్రెస్ పార్టీపై ఉందని, అందుకే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తూ ముందుకు సాగుతోందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం అందరం కష్టపడి ప్రజల కోసం పని చేసే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.

## నీటిని ఆదా చేయడం అందరి బాధ్యత

### – ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్



**హైదరాబాద్, మార్చి 22 (ప్రజా జ్యోతి) :** నీటిని సంరక్షించడం మనందరి బాధ్యత అని ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్ అన్నారు. చిన్న చిన్న పనులు చేయడం ద్వారా చాలావరకు నీటిని ఆదా చేయవచ్చని పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ట్రస్ట్, సేవ్ ఎర్త్ ఫౌండేషన్, మమత ఎడ్యుకేషన్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నీటి సంరక్షణ చైతన్య రథాన్ని జలమండలి ప్రధాన కార్యాలయంలో జలమండలి ఎండి సుదర్శన్ రెడ్డి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గున్న కృష్ణచంద్ర రెడ్డి, డాక్టర్ టి.సురేందర్, కే.సుభాష్ చంద్ర, యానాల ప్రభాకర్ రెడ్డి, ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి జాల సత్యనారాయణ ఇతర అధికారులతో కలిసి దాన కిషోర్ జండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా దాన కిషోర్ మాట్లాడుతూ గతంలో గాంధీ సంస్థలు నిస్వార్థంగా సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నాయని అభినందిస్తూ ఈ సంవత్సరం కూడా నీటి యొక్క ఆవశ్యకత, ఇంకుడు గుంతల పునరుద్ధరణ, అవగాహన ర్యాలీలు విద్యాసంస్థలలో ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించి ప్రజల్లో క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని కోరారు. దాన కిషోర్ ను గాంధీ సంస్థల ప్రతినిధి గున్న కృష్ణచంద్రారెడ్డి ఇతర అధికారులతో కలిసి చేనేత శాలువా కప్పి గాంధీజీ జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో గాంధీ సంస్థల ప్రతినిధులు వై.చైతన్య, వై.శివారెడ్డి, భార్గవ్, సాయి, నాగరాజు, సతీష్, ప్రణీత్ రెడ్డి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన నీటిని అందించటం మనందరి బాధ్యత

### – గాంధీ సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి

**హైదరాబాద్, మార్చి 22 (ప్రజా జ్యోతి) :** భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన నీటిని అందించటం మనందరి బాధ్యత అని గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి అన్నారు. ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా శుక్రవారం నుండి ఐదు రోజులు ప్రజలకు నీటి సంరక్షణపై అవగాహన కల్పించడానికి గాంధీ సంస్థల ప్రతినిధులు స్వచ్ఛందంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇంకుడు గుంతల పునరుద్ధరణ కార్యక్రమాలు చేయాలని, గతంలో తాము బావి, చెరువు నీళ్ళు త్రాగే వారమని ఇప్పుడు బాటిల్స్ కొనుక్కొని త్రాగవలసి వస్తుందని, రానున్న తరాలు ఏమి త్రాగి బ్రతుకుతారని ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రతి ఒక్కరు ప్రకృతిని సంరక్షిస్తే సమస్త ప్రాణికోటి జీవిస్తుందని అప్పుడు సమాజం శాంతితో సుస్థిర అభివృద్ధి చెందుతుందని అన్నారు. తదనంతరం సంస్థల కన్వీనర్ డాక్టర్ టి.సురేందర్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి 'సేవ్ వాటర్ సేవ్ లైఫ్', 'నిర్మిద్దాం నిర్మిద్దాం ఇంకుడు గుంతలు నిర్మిద్దాం' అని ప్రధాన వీధుల గుండా ప్లగ్ కార్డ్స్ తో నినాదాలు చేస్తూ, కరపత్రాలు పంచుతూ, చైతన్య రథంతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి, ప్రభు, కనకదుర్గ, సాయి, భార్గవ్, సతీష్, ప్రణీత్ రెడ్డి, చైతన్య, శివారెడ్డి, నరసింహ, నాగరాజు, రఘురాం తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పనలో ఎల్లప్పుడూ ముందుంటా

- కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అన్ని రంగాలలో అభివృద్ధి
- బి కాంగ్రెస్ పార్టీ శేర్లింగంపల్లి ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్



**కూకట్‌పల్లి, మార్చి 22 (ప్రజా జ్యోతి) :** ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఎల్లప్పుడూ ముందుంటానని శేర్లింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ డ్రైనేజ్ సమస్య గురించి శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే వి. జగదీశ్వర్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. గత ప్రభుత్వంలో జరగాల్సిన పనులు ఇంకా కాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వంద రోజులలో అభివృద్ధి జరగడంతో ప్రజలలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. జగదీశ్వర్ గౌడ్ ఆదేశాలతో ప్రగతి నగర్ లోని రోడ్లు, డ్రైనేజీ, బోర్వెల్ పనులను గత మూడు సంవత్సరాల నుంచి జరగని అభివృద్ధి ప్రస్తుతం ఇప్పుడు జరగడం సంతోషంగా ఉందని ప్రగతి నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రగతి నగర్ ప్రజలు తరఫున కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే జగదీశ్వర్ గౌడ్ కు, జివిఆర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచర్ల విష్ణు, శ్రీరాములు, వెంకటేష్, శంకర్ రావు, రాజు, శ్రీనివాస్ ముదిరాజ్, రఘు గౌడ్, నాగేందర్, వాణి తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**కీసర. మార్చి.22(ప్రజా జ్యోతి)** తమ చిన్ననాటి మిత్రుడు అనారోగ్యంతో కెశబోయిన రమేష్ ముదిరాజ్ అకాలంగా మరణించడం బాధాకరమని తోటి మిత్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితిని గమనించిన కీసర పదవ తరగతి 2000-2001 బ్యాచ్ స్నేహితులందరం కలసి రమేష్ కుటుంబంకు మనోధైర్యం కల్పించారు. అందరూ కలిసి ఒక్కొచేయిగా వేసుకున్న నగదు 61,500/- తో పాటు 50కిలోల బియ్యంను అందించారు. రమేష్ కుటుంబీకులకు ఎప్పుడు ఎలాంటి కష్టం వచ్చిన అందుబాటులో ఉంటామని అధైర్యపడవద్దని సూచించారు. కార్యక్రమంలో చిత్తర్ల మహేష్ గౌడ్, రామిడి వినయ్ రెడ్డి, కర్రె గణేష్, జూపల్లి మోహన్, కె.ప్రవీణ్ చారి, శ్రీశైలం, పాపయ్య, సి.హెచ్ మహేందర్, పవన్ గౌడ్, నల్ల శ్రీకాంత్ రెడ్డి, పి.శ్రీకాంత్, జి. రాజు, ఏ.రాజు, ఎం.నర్సింహ, ఎం.రాజు, కె.సత్యనారాయణ, చిలుక రాజులు కలిసి వెళ్లారు. సహాయం చేసిన అందరికి ఆ కుటుంబం ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## హిందూ ముస్లిం.. గంగా జమున తహజిబ్

- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ - జెపి దర్గాలో ఘనంగా ఇఫ్తార్ విందు
- హాజరైన కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్







**కొత్తూరు మార్చి 22 (ప్రజా జ్యోతి)** సమాజంలో హిందూ, ముస్లిం భాయి భాయిగా సామరస్యంతో జీవిస్తున్నారని తెలంగాణలో గంగా జమున తహజీబ్ లాంటిదని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నియోజక వర్గంలోని హజరత్ జహంగీర్ పీర్ దర్గా పుణ్యక్షేత్రంలో ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే శంకర్ తదితరులు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, కొత్తూరు నందిగామ ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, తెలంగాణ వర్ఫ్ బోర్డ్ అజ్మతుల్లా హుసేని తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ఫలహారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫరూక్నగర్ ఎంపీపీ ఖాజా ఇద్రిస్, బాబర్ అలీఖాన్ ఇబ్రహీం, ఖాదర్ గోరీ, రవి కుమార్, హరినాద్ రెడ్డి, సుదర్శన్ గౌడ్,అంబటి ప్రభాకర్,ఖదీర్, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బిజెపికి గుణపాఠం చెబుతారు

కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాధగోని జంగయ్య గౌడ్

ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం

పదేళ్లవుతున్న నిత్యావసరాల ధరలు నియంత్రించలేదు



**ఇబ్రహీంపట్నం, మార్చి 22 (ప్రజాజ్యోతి)** పెట్రోల్, డీజిల్, నిత్యవసరాల ధరలు ఇబ్బడిముబ్బడిగా పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తోందని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాధగోని జంగయ్య గౌడ్ అన్నారు. మంచాలలో శుక్రవారం జంగయ్య గౌడ్ మాట్లాడుతూ..కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తే నిత్యవసరాల ధరలు పెట్రోల్ డీజిల్ ధరలు పెరగకుండా నియంత్రిస్తామని మాయ మాటలు చెప్పిందని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టి పదేళ్లవుతున్న నిత్యవసరాల ధరలు పెట్రోల్ డీజిల్ ధరలు అదుపు చేయటంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందన్నారు. మరోవైపు ధరలు రెండింతలుగా పెంచి దేశ ప్రజల నడ్డి విరిసిన బిజెపి పార్టీ కేంద్ర ప్రభుత్వం అన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నిత్యవసరాల సరుకుల ధరలు పెట్రోల్ డీజిల్ ధరలు ఇక ప్రజలు వాడుకునే ఇతర వస్తువులు. అదుపులో ఉంచిందని బిజెపి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటయ్యాక విపరీతంగా పెరిగిన ధరలతో పేద ప్రజలు నాన ఇబ్బందులు ఎదుర్కొంటున్నాన్నారని అన్నారు. నిత్యవసరాల దరల నియంత్రణ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

## నిరుపేద కుటుంబాలకు నాయకుడు సిఎల్ శ్రీనివాస యాదవ్ తనవంతు సహకారం



**(ప్రజా జ్యోతి మార్చ్22/ తలకొండపల్లి)** అండ రోడ్డు ప్రమాదంలో బీఆర్ఎస్ యువ కార్యకర్త మృతి బాధిత కుటుంబానికి అండగా ఉంటామని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్ హామీ కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన బీ.ఆర్.ఎస్ పార్టీ యువ కార్యకర్త ఆనంద్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈరోజు శ్రీనివాస్ యాదవ్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అన్ని విధాల అండగా ఉంటామని బీ.ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని లిబీ.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ అన్నారు ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి 5,000 వేల రూపాయల ఆర్థిక సహకారం అందజేశారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ యాదవ్,యాదయ్య శ్రీకాంత్ యాదవ్, శ్రీను ,కుమార్, శేఖర్,తిరుపతయ్య శ్రీశైలం ,సాయి తదితరులు పాల్గొన్నారు

## సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలి

- డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్
- భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం



**ఇబ్రహీంపట్నం, మార్చి 22 (ప్రజా జ్యోతి ) :** స్వచ్చంధ సేవా కార్యక్రమాల్లో ఆపద, విపత్తు సమయాల్లో ప్రజలను ఆదుకోవడంలో యువత ముందుండాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ,ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 93వ వర్ధంతి సందర్భంగా పాషా నరహరి స్మారక కేంద్రంలో శుక్రవారం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వెంకటేష్ మాట్లాడుతూ... భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు మన దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన యువకిషోరాలని కొనియాడారు. నేటి యువతకు భగత్ సింగ్ ఆయన సహచరుల జీవితం నిరంతరం స్ఫూర్తిదాయకంగా ఉంటుందని స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని యువత సమాజం కోసం పని చేయడానికి ప్రోత్సహించడం కోసం డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ సంఘాలు ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. రక్తదానంతో ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడడానికి ఉపయుక్తంగా ఉంటుందని గుర్తు చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు బి శంకర్, పి జగన్ లు మాట్లాడుతూ..అడిగిన వెంటనే రక్తదానం చేసిన దాతలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో మరింత మందికి సాయం చేసి నేటి యువత భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవుల మార్గంలో నడవాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఆలంపల్లి జంగయ్య, చెనమోని రాఘవేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మస్కు చరణ్, డీవైఎఫ్ఐ నాయకులు మహేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు మద్దెల శ్రీకాంత్, బోడ వంశీ,తరంగ్, వేణు, వినయ్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.